RNI NO. 2011/39006

# పబ్లిక్ టుడే

దిన పత్రిక జనం కోసం


చిత్తూరు/తిరుపతి

సంపుటి : 3 సంచిక : 61 మంగళవారం 3 మార్చి 2026

పబ్లిషర్ : రాజారెడ్డి - కసవనూరు, వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా



ముగిసిన శ్రీవారి తెప్పోత్సవాలు



## బీఆర్ నాయుడిని మనిషిగానే చూడను

### మీడియా సమావేశంలో భూమన కరుణాకర్‌రెడ్డి

**తిరుపతి పబ్లిక్ టుడే ప్రతినిధి:** బీఆర్ నాయుడూ.. నువ్వు నా కాలి గోటికి కూడా సరిపోవు. బీఆర్ నాయుడు నీలాంటి వాడిని మనిషిలా కూడా చూడను'అని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుపై మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తిరుపతి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు ఓ మహిళతో పలు ప్రాంతాల్లో సన్నిహితంగా ఉన్న వీడియోలు, ఫొటోల్ని మీడియా ఎదుట విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'తనపై డీప్ ఫేక్ వీడియోతో సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని బీఆర్ నాయుడు చేసిన వ్యాఖ్యలపై భూమన కరుణాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అది డీప్ ఫేక్ వీడియో కాదు. ఫ్యాక్ట్ చెక్ చేసిన తర్వాతనే మేం ఆ వీడియోలపై మాట్లాడాం. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియాలో విమర్శలు వచ్చాయి. టీటీడీ చైర్మన్ పదవికి బీఆర్ నాయుడు రాజీనామా చేయాలని అడిగాం. 2019లో వీడియోలోని మహిళ చంద్రబాబుకు లేఖ రాశారు. ఆ లేఖలో బీఆర్ నాయుడు భయంకరమైన మహిళా వ్యసనపరుడని చెప్పారు. లెటర్‌లో రాసిన ప్రతి అక్షరానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. ఆ లేఖతో బీఆర్ నాయుడు కంటతడి పెట్టుకుంటే నేను ఆయన్ను నమ్మాను. కానీ ఇప్పుడు వీడియోలు ప్రత్యక్షమయ్యాయి. విచారణ జరిపిస్తే అసలు రంగు బయటపడుతుంది. టీటీడీ చైర్మన్ పదవికి బీఆర్ నాయుడు రాజీనామా చేయాలి. రాజీనామా చేయకుంటే మరిన్ని వాస్తవాలు బయటకొస్తాయని భూమన కరుణాకర్‌రెడ్డి హెచ్చరించారు.

## జీడీ నెల్లూరులో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకొస్తా

### రాహుల్ గాంధీకి హామీ ఇచ్చిన డీసీసీ ప్రెసిడెంట్ రమేష్ బాబు



**గంగాధర నెల్లూరు, పబ్లిక్ టుడే:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తానని ఆ పార్టీ జాతీయ అధినేత రాహుల్ గాంధీకి డిసిసి అధ్యక్షులు రమేష్ బాబు హామీ ఇచ్చారు.సోమవారం విఖారాబాద్ లో గత పది రోజులుగా నిర్వహించిన డిసిసి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో రాహుల్ గాంధీ హాజరయ్యారు,ఈ సందర్భంగా ముగింపు సమావేశంలో రాహుల్ గాంధీతో కుటుంబ సమేతంగా డిసిసి అధ్యక్షులు రమేష్ బాబు ఆయనతో కొన్ని గంటల పాటు గడపడం చాలా సంతోషదాయకమన్నారు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తాము చేసిన సేవలను గుర్తించి డిసిసి పదవిని అప్పగించినందుకు జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ఏపీసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి, కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో చురుకుదనం కలిగిన రమేష్ బాబుకు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు ప్రశంసించారన్నారు.



# ఐదు కోట్ల విలువ ఎర్ర చందనం స్వాధీనం

## 8 మంది స్మగ్లర్లు అరెస్ట్ - 3 వాహనాల స్వాధీనం

**తిరుపతి పబ్లిక్ టుడే ప్రతినిధి:** తిరుపతి లోఎర్రచందనం స్మగ్లర్లపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మరోసారి విరుచుకుపడ్డారు. సోమవారం తెల్లవారుజామున నిర్వహించిన మెరుపు దాడిలో సుమారు రూ.5 కోట్ల విలువైన 195 ఎర్రచందనం దుంగలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా 8 మంది అంతర్రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేసి, 3 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. గత కొంత కాలంగా కర్ణాటకలోని మారుమూల ప్రాంతంలో కోళ్ల ఫారం పేరుతో స్మగ్లింగ్ చేస్తున్నారు. అటవీ ప్రాంత సరిహద్దుల్లో స్మగ్లర్లు భారీ ఎత్తున ఎర్రచందనాన్ని తరలించేందుకు సిద్ధమవుతున్నట్లు పక్కా సమాచారం అందిన వెంటనే సినీ ఫక్కీలో వారిని చుట్టుముట్టారు. పోలీసుల రాకను గమనించిన స్మగ్లర్లు.. పారిపోయే ప్రయత్నం చేసేలోపు వారిని పట్టుకున్నారు. స్మగ్లర్లను పట్టుకున్న బృందాన్ని ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు. స్మగ్లింగ్‌కు పాల్పడే వారిపై, సహకరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.





# నేడు శ్రీవారి ఆలయం మూసివేత



**తిరుమల పబ్లిక్ టుడే;** తిరుమలలోని శ్రీనివాసుడి దర్శనానికి వెళ్లే భక్తులకు అలర్ట్.. నేడు చంద్రగ్రహణం కారణంగా మూసివేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు శ్రీవారి ఆలయం మూసివేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే, నేడు శ్రీవారి ఆలయంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు, ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు మొత్తం రద్దు చేశారు. సోమవారం రాత్రి వరకు మాత్రమే భక్తులను క్యూ లైనులోకి అనుమతి ఇవ్వనున్నారు. సర్వదర్శనం భక్తులకు సో మవారం తిరుపతిలో జారీ చేసే దర్శన టోకెన్లు రద్దు చేస్తున్నట్లు టీటీడీ ప్రకటించింది.

# ముగిసిన శ్రీవారి తెప్పోత్సవాలు

**తిరుమల పబ్లిక్ టుడే;** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి వార్షిక తెప్పోత్సవాలు సోమవారం సాయంత్రం అత్యంత వైభవంగా ముగిశాయి. ఐదు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల చివరి రోజున మలయప్ప స్వామి వారు శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీవారి పుష్కరిణిలో ఏడు చుట్లు విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. వేలాది మంది భక్తులు పుష్కరిణి మెట్లపై ఆసీనులై గోవింద నామస్మరణతో స్వామివారిని దర్శించుకున్నారు. మొదటి రోజు శ్రీరాముడి అలంకారంలో, రెండో రోజు శ్రీకృష్ణుడి అలంకారంలో భక్తులకు కనువిందు చేసిన స్వామివారు, చివరి మూడు రోజులు శ్రీదేవి, భూదేవి సమేతంగా తెప్పపై విహరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ మరియు పోలీసులు పటిష్టమైన భద్రత, లైటింగ్, పారిశుద్ధ్య ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ వార్షిక తెప్పోత్సవాలు ప్రశాంతంగా ముగిశాయని టీటీడీ అధికారులు వెల్లడించారు.



## టపాసుల గోడౌన్లపై ట్రైనీ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ




**తొట్టంబేడు, మార్చ్ 2, పబ్లిక్ టుడే:** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో జరిగిన టపాసుల ఫ్యాక్టరీ పేలుడు దృష్ట ముందస్తు జాగ్రత్తగా తిరుపతి జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ సందీప్ రఘు వంశీ జిల్లాలలోని పలు ప్రాంతాల నందు టపాసుల గోడౌన్లను,దుకాణాలను సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు,ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు నందు ఎమ్మార్వో భారతితో కలిసి టపాకాయల దుకాణాలను మరియు గోడౌన్ లను తనిఖీ చేశారు,దుకాణదారుల లైసెన్సు మరియు స్టాక్ వివరాలను అడిగి తెలుసుకుని ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలలని తెలియజేశారు,పట్టణంలోని టపాసుల దుకాణం నందు రక్షణ సరైన వలయం లేనందున దుకాణాన్ని సీజ్ చేశారు,తొట్టంబేడు ఎమ్మార్వో భారతి మాట్లాడుతూ కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు సోమవారం తిరుపతి జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ సందీప్ రఘు వంశీ శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం నందు ఉన్న టపాసుల దుకాణాలను గోడౌన్లను తనిఖీలు చేసి. లక్ష్మి గణపతి అనే టపాసుల గోడౌన్కు సరైన సేఫ్టీ వెక్యుమెంట్ లేకపోవడంతో గోడౌన్ ను సీజ్ చేయమని ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం దుకాణాన్ని సీజ్ చేస్తున్నామని తెలియజేశారు. రెవిన్యూ శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వికలాంగులకు నూతన పెన్షన్ పంపిణీ



**రామకుప్పం,మార్చి 2:** మండల పరిధిలోని కెంచన బల్ల, ఉన్నిగానిపల్లి పంచాయతీ పరిధిలోని వికలాంగులు, వితంతువులకు నూతన పెన్షన్లను అధికారులు, ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. కెంచన బల్ల లో 21 మందికి, ఉన్నిగానిపల్లిలో 18 మందికి రెండు నెలల పెన్షన్ను 12 వేల రూపాయలను లబ్ధిదారులకు అందజేశారు. గత 7 సంవత్సరాలు నుంచి వికలాంగులకు పెన్షన్ అందక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో పెన్షన్ మంజూరుతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేత నారాయణ చారి, ఎంపీపీ సులోచన గుర్రప్ప, వైస్ ఎంపీపీ వెంకట్రామ గౌడు, మాజీ సర్పంచ్ల రామ్మూర్తి, జయశంకర్, యూనిట్ ఇన్చార్జ్ చంద్రశేఖర్ రెడ్డి, కోక్లస్టర్ ఇంచార్జ్ శంకరాచలం, నేతలు నాగభూషణం, సత్తి, మహేంద్ర నాయుడు, సుభాష్, మనేష్, గుణశేఖర్, నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల హెల్మెట్లపై అవగాహన

**రామకుప్పం,మార్చి 2:** ద్విచక్ర వాహనాలు భద్రత, హెల్మెట్ల పై అక్షర స్కూల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలో విద్యార్థిని, విద్యార్థులు హెల్మెట్లపై ర్యాలీ చేపట్టారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి వాహన వాహనాలు నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ రెడ్డి శేఖర్, అక్షర స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే పులివర్తి నానికి బలిజల ఘన సన్మానం



**తిరుపతి రూరల్, పబ్లిక్ టుడే :** విజయనగర సామ్రాజ్యాన్ని చంద్రగిరి కోట కేంద్రంగా పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) చంద్రగిరిలో ఏర్పాటు చేసేందుకు కృషి చేయడం అభినందనీయమని బలిజ సంఘం నాయకులు సరిత నాగరాజు రాయల్, తమ్మిశెట్టి మురళి రాయల్ అన్నారు. సోమవారం రఘునాథ రిసార్ట్స్ని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే పులివర్తి నానిని కలిసి ఘనంగా సన్మానించారు. చంద్రగిరిలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటుకు, శ్రీకృష్ణదేవ రాయల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నించడం చాలా శుభ పరిణామం పేర్కొన్నారు. అనంతరం శాలువా కప్పి గజ పూలమాల తో బలిజ సంఘం నాయకులు సత్కరించి అభినందనలు తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని బలిజల చిరుకాల వాంఛని కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే పులివర్తి నాని, ద్వారా సాకారం అవుతున్నందుకు . శ్రీకృష్ణదేవరాయల పట్ల పులివర్తి నాని చూపిన అభిమానానికి బలిజలు, కాపులందరం కూటమి పార్టీకి, పులివర్తి నానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, పోకల జనార్ధన్, జానకి, బి నరేంద్ర, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రక్షణ, సైబర్ భద్రతపై అవగాహన



**తిరుపతి పబ్లిక్ టుడే, మార్చి 2:** సోమవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు నిర్వహించిన మార్చి 08న మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సమీక్షించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, పోలీసు, ఐసిడిఎస్, మెప్మా, డీఆర్డీఏ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. మహిళల సాధికారత, భద్రత, ఆరోగ్య పరిరక్షణ, ఆర్థిక స్వావలంబన అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచ మహిళా దినోత్సవాన్ని కేవలం ఉత్సవంగా కాకుండా మహిళల హక్కులు, అవకాశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించే వేదికగా ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన ర్యాలీలు, సదస్సులు, ఆరోగ్య శిబిరాలు, విజయవంతమైన మహిళల సన్మాన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.అలాగే స్వయం సహాయక సంఘాల ప్రదర్శనలు, మహిళల తయారీ ఉత్పత్తుల స్టాల్స్, నైపుణ్యాభివృద్ధి శిక్షణలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యాసంస్థల్లో బాలికల హక్కులు, భద్రత, లింగ సమానత్వంపై చర్చలు చేపట్టాలని తెలిపారు.మహిళలకు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన ప్రతి మహిళకు సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రతా పరమైన అంశాలపై పోలీసు శాఖ సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాలు సజావుగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, మహిళల రక్షణ మరియు ముఖ్యంగా పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో రూపొందించిన ప్రత్యేక పోస్టర్లను ఆవిష్కరించారు. నేటి డిజిటల్ యుగంలో మహిళలు సాంకేతికతను వినియోగించుకుంటూనే, ఆన్లైన్ వేదికలపై పొంచి ఉన్న సైబర్ ముప్పుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సోషల్ మీడియా వేధింపులు, లోన్ యాప్ మోసాలు మరియు ఇతర ఆన్లైన్ ఆర్థిక నేరాల నుండి మహిళలు తమను తాము ఎలా కాపాడుకోవాలో వివరించడం జరిగిందన్నారు.

## స్థల ఆక్రమణ పై ఫిర్యాదు



**రామకుప్పం,మార్చి 2:** మండల శివార్లలోని ఎస్టీ హాస్టల్ సమీపంలో అంబేద్కర్ భవనానికి ఇచ్చిన స్థలంలో కొంతమంది చదును చేసి ఆక్రమించుకుంటున్నారని ప్రజా సంఘాలు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కుప్పం ఆర్డీవో విజయలక్ష్మి, మండల తహసిల్దార్ కౌలేష్ కు వినతి పత్రం అందజేశారు. బందార్లపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 577/7 ఆక్రమణ గురైందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అంబేద్కర్ భవనానికి ఎంపీ నిధుల కూడా మంజూరు అయిందన్నారు. అధికారులు స్థల ఆక్రమణ చేసిన వారిపై చర్యలు తీసుకొని అంబేద్కర్ భవన నిర్మాణానికి సహకరించాలని కోరారు. అదేవిధంగా మాదిగల స్మశాన వాటికకు చెందిన భూమి, జగనన్న కాలనీలో ప్రభుత్వ భూములను విక్రయించారని అనర్హులకు పట్టాలిచ్చారని దీనిపై విచారణ జరిపి అక్రమార్కులను శిక్షించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత నేతలు ,ప్రజా సంఘాలు పాల్గొన్నారు.

# దేవత మూర్తి విగ్రహాలు విరగొట్టారు

**- శివ కామేశ్వరి పీఠం పీఠాధిపతి శ్రీనివాసనంద స్వామి ఆరోపణ**




**తిరుపతి ప్రెస్ క్లబ్ పబ్లిక్ టుడే మార్చి 2:** శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయం యొక్క క్షేత్ర రక్షక శక్తులుగా ఉన్న విగ్రహాలను గత ప్రభుత్వం పాలనలో ధ్వంసం చేశారని,శివ కామేశ్వరి పీఠాధిపతి శ్రీనివాసనంద స్వామి సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆరోపించారు. విమాన గోపురం పై ఉన్న దిక్పాలకులు,గరుత్మంతుడు, కిన్నర,గణాలు,ఉపదేవతల విగ్రహాలు ఆగమ శాస్త్రం ప్రకారం అవి పొందుపరిచారని,ఇవి క్షేత్ర,రక్షక శక్తులుగా భావించబడతాయని చెప్పారు.అలాంటి విగ్రహాలను కుట్రపూరితంగా గత పాలక ప్రభుత్వం వాటిని విరకొట్టి పడే వేశారని పేర్కొన్నారు. విమాన గోపురానికి బంగారం తాపడం పనుల పేరుతో టీటీడీ ఇచ్చిన100 కేజీల బంగారంలో 50 కేజీలకు పైగా లూటీ చేశారని ఆరోపించారు. 9 లేయర్స్ తో వేయవలసిన తాపడం,రెండు,మూడు లేయర్స్ మాత్రమే వేసి మిగిలిన బంగారాన్ని దోచేసారని ఆరోపించారు.

2021 నుంచి 2023 ఏప్రిల్ వరకు జరిగిన పనిని ఎందుకు ఫోటోలు,వీడియోలు, తీయలేదని, కాంట్రాక్టర్ జ్యోతి అనధికారికంగా ఇద్దరు ముస్లిం వ్యక్తులకు సబ్ కాంట్రాక్టు ఇచ్చిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.ఆ వ్యక్తులను టీటీడీ విజిలెన్స్ వారికి పట్టించడం జరిగిందని,వారిని రాత్రికి రాత్రే వాళ్ళ ఇద్దరినీ పంపించేశారని చెప్పారు. విమాన గోపురం పై ఉన్న విగ్రహాలను సబ్ కాంట్రాక్టర్ విరగ్గొట్టిన విషయం టీటీడీ అధికారులకు,విజిలెన్స్, సిబ్బందికి ఆలయ సిబ్బందికి, జీయర్లకు,ప్రధాన అర్చకుడికి, అందరికి తెలుసని,కానీ ఎవరు కూడా నిజం బయట పెట్టలేదని,వైసీపీ నుంచి ఎక్కడ ప్రాణభయం వస్తుందో అని భయపడి చెప్పలేదని అన్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,ఎక్స్ ఈవో ధర్మారెడ్డి, ఎక్స్ టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి,

ఎక్స్ చైర్మన్ కరుణాకర్ రెడ్డి వారి ఇరువురికి హిందూ మతం మీద ఏ మాత్రం నమ్మకం కానీ,విశ్వాసం గానీ,భక్తి గానీ లేవని, హిందూ ధర్మాన్ని నాశనం చేయడానికే ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం విగ్రహాలను పున ప్రతిష్ట చేసి,తిరిగి శక్తిని కేంద్రీకృతం చేయాల్సిన అవసరం ఉంది అని,కుట్ర పూర్వకంగా విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి,చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రగిరి కృష్ణానంద స్వామి, చీనేపల్లి కిరణ్,నీలకంఠ, అశోక్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయల జయంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



**గంగాధర నెల్లూరు పబ్లిక్ టుడే మార్చి02:** శ్రీకృష్ణ దేవరాయలు జయంతి,వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బలిజ కాపు సంఘ నేతలు విజ్ఞప్తి చేశారు.సోమవారం గంగాధర నెల్లూరు తాసిల్దార్ శ్రీనివాసులకు వారి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జాతీయ కాపు సంఘ ప్రచార కార్యదర్శి గోపి రాయల్,చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షులు విజయ్ బాబు, జీడీ నెల్లూరు అధ్యక్షులు ప్రసాద్ రాయల్ అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,విజయనగర సామ్రాజ్యధినేత, దేశభాషలందు తెలుగు లెస్స అని చాట్ చెప్పిన మహనీయుడు,తిరుగులేని ఓటమి ఎరుగని రారాజు, బలిజ కాపు కులస్తుల ఆరాధ్య దైవం,శ్రీకృష్ణదే వరాయలు లాంటి మహనీయుడిని ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు,ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో నూతన జీవోని విడుదల చేసి బలిజ కులస్తులకు న్యాయం చేయాలని కోరారు,అలా లేని పక్షంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రమంతా ఏకమై రోడ్లపైకి వచ్చి ఆందోళన నిరసనలు చేస్తామని హెచ్చరించారు,వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శ్రీకృష్ణదేవరాయుల వారిని గౌరవించే విధంగా ఈవోను విడుదల చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు దాము లక్ష్మి ప్రియ,వెంకటేష్,రమేష్, సుబ్రహ్మణ్యం శెట్టి, వాసుదేవ శెట్టి,పాండురంగారావు, కేశవులు శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రుద్రమ్మ తిరునాళ్ల మహోత్సవం



**పుల్లంపేట, మార్చి 2 పబ్లిక్ టుడే:** పుల్లంపేట మండలం, దేవరకొండ నందు, నాయుకులు, ప్రజలు, ఆలయ కమిటీ వారు ఆహ్వానం మేరకు శ్రీ కనుక రుద్రమ్మ తిరుణాల్లో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన లి రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో చల్లని దీవెనలు ఇవ్వాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు నెబిఋ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి వారి సతీమణి ముక్కా వరలక్ష్మి అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ముక్కా వరలక్ష్మి సన్మానించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది,. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సుగవాస ప్రసాద్ బాబు ప్రమాణ స్వీకార మహోత్సవం



**కోడూరు, మార్చి 2 పబ్లిక్ టుడే:** మదనపల్లి లో నిర్వహించిన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాస ప్రసాద్ బాబు ప్రమాణ స్వీకార మహోత్సవంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇంచార్జిలతో కలిసి పాల్గొన్న రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు ఖఋణాా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి లి మరియు తనయుడు లియువనాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి అనంతరం రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాస ప్రసాద్ బాబు గారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ భారీ ఎత్తున పాల్గొన్నారు.

# శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాహుల్ గాంధీ




**శ్రీకాళహస్తి, మార్చి 2, పబ్లిక్ టుడే:** తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ జిల్లా, అనంతగిరి నందు జరిగిన కాంగ్రెస్ పార్టీ శిక్షణా తరగతులు ముగింపు కార్యక్రమానికి భారతదేశ లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని చూస్తుంటే బ్రిటిష్ వాళ్లని తరిమేసినటువంటి స్వాతంత్ర్య సమరయోధులు గుర్తుకు వస్తున్నారని అన్నారు,రాబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వాతంత్ర సమరయోధుల వలె పోరాడి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, ఇతర జిల్లాల డిసిసి అధ్యక్షులు, నగర అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



**రామకుప్పం,మార్చి 2:** రామకుప్పం మండల పరిధిలోని చిక్కపల్లి తండా గ్రామంలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి చిక్కపల్లి తండాకు చెందిన శ్యామరాజ నాయక్ (45) గత బుధవారం ఇంట్లో ఉరి వేసుకున్నాడు. భార్య బంధువుల ఇంటికి వెళ్లి సోమవారం చిక్క పల్లి గ్రామానికి చెరుకుంది. భర్త ఉరి వేసుకుని ఉండడాన్ని గమనించి స్థానికులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పంచనామా నిమిత్తం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చిట్ ఫండ్‌పై జాగ్రత్తగా ఉండాలి



**శాంతిపురం, పబ్లిక్ టుడే:** పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో శాంతిపురం మండల గ్రామస్తులకు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఐ నరేష్ కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో అనధికారికంగా (ఇల్లీగల్గా) పనిచేస్తున్న చిట్ ఫండ్ ఏజెంట్ల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. సరైన అనుమతులు లేకుండా చిట్ ఫండ్ వ్యాపారం నిర్వహించే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, ప్రతి చిట్ ఏజెంట్ సంబంధిత అధికారుల నుండి చట్టబద్ధమైన లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలియజేశారు. గ్రామస్తులు తమ డబ్బును పెట్టుబడి పెట్టే ముందు చిట్ నిర్వాహకుల అర్హతలను ధృవీకరించు కోవాలని, అలా కాదని ఎవరైనా చట్ట విరుద్ధంగా ఎవరైనా చీటీలను నడిపినట్లు తెలిస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోనడుతాయని హెచ్చరించడమైనది. ఈ కౌన్సెలింగ్ కార్యక్రమం ప్రజలను ఆర్థిక మోసాల నుండి రక్షించడమే లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పలు గ్రామస్థులు పాలొన్నారు.

# కర్లగట్టలో నూతన దివ్యాంగ పెన్షన్ల పంపిణీ



**శాంతిపురం పబ్లిక్ టుడే :** మండల పరిధిలోని కర్లగట్ట గ్రామపంచాయతీలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నూతనంగా 12 మందికి వికలాంగుల పెన్షన్ ను ప్రభుత్వం మంజూరు చేసింది. మంజూరైన పెన్షన్లను సోమవారం కర్లగట్ట గ్రామపంచాయతీ టిడిపి నాయకులు పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి ఒక్కొక్కరికి రెండు నెలల పెన్షన్ ను12000 చొప్పున అందించారు. వికలాంగులకు నూతన పెన్షన్ అందడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యూనిట్ ఇంచార్జ్ గిరిధర్, రుద్రప్ప, చంద్ర, మురుగేష్ మరియు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ మృత్యుంజయ స్వామికి ప్రత్యేక పూజలు



**శ్రీకాళహస్తి, మార్చి 2, పబ్లిక్ టుడే:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుని ఆలయ ఆవరణంలో గల మృ త్యుంజయ స్వామికి సోమవారం పురస్కరించుకొని వేద పండితులు కరుణ గురుకుల్ ఆధ్వర్యంలో అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ కార్యద్రమంలో స్వామివారిని వీభూది, కుంకుమ, గంధము, నారికేల, జలము, తేనే, పంచామృతాలతో అభిషేకిం చారు. అనంతరం స్వామి వారిని వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. స్వామి వారు అత్యంత ఆకర్షితుడై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పుర ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# సునందకు రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారం



**శ్రీకాళహస్తి, మార్చ్ 2, పబ్లిక్ టుడే:** తొట్టంబేడు మండలం చిన్న సింగమాల గ్రామం నందు కలంకారి వృత్తినే నమ్ముకుని జీవనాధారం సాగిస్తున్న గ్రామీణ మహిళ మల్లం సునందకు ఫిబ్రవరి 24వ తేదీన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చే గౌరవ పురస్కారం అందుకున్నారు కలంకారి కలంకారిణి మల్లం సునంద మాట్లాడుతూ కలంకారి కళను 2006 నుంచి నేర్చుకుంటూ జీవనాధారం సాగిస్తున్నానని, భర్త కరోనా సమయంలో మృతి చెందాడని, అప్పటినుంచి ఈ కలంకారికలలో వచ్చే ఆదాయంతో జీవనం సాగిస్తూ బిడ్డలను ఉన్నత చదువులు చదివిస్తున్నానని అన్నారు, నేర్చుకున్న కలంకారి కళను మరింత అభివృద్ధి పరచాలనే దిశగా గ్రామంలో 27 మంది మహిళలకు ఈ కలంకారి కలను నేర్పిస్తూ వారికి జీవనాధారం కల్పిస్తున్నానని తెలియజేశారు. రాష్ట్రపతి భవనంలో శ్రీకాళహస్తికే ప్రతిష్ఠాత్మకైన కలంకారి కల డిజైన్లను ఏర్పాటు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టారని, అందులో భాగంగా శ్రీకాళహస్తి నుంచి 21 మంది కళాకారులు ఆహ్వానించగా, కలంకారి కళాకారులు రాష్ట్రపతి భవన్ చేరుకొని అక్కడ తయారు చేసిన కలంకారి డిజైన్లను రాష్ట్రపతి భవనం నందు చిత్రపటాలుగా ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. కలంకారి కళా యొక్క గొప్పతనాన్ని అభినందిస్తూ, రాష్ట్రపతి ద్రౌపతిముర్ము తమను సత్కరించి షీల్డ్ అందజేశారని. అంతటి పెద్దవారిని కలుసుకోవడం ఓ గ్రామీణ మహిళగా ఆనందపడుతున్నానని తెలియ జేశారు. గ్రామీణ మహిళలను అభివృద్ధిపరిచే దిశగా ఇలా ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మహిళా శ్రేయస్సు సమాజ పురోగతి



**శ్రీకాళహస్తి, మార్చ్ 2, పబ్లిక్ టుడే:** మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే. ఆర్. సూర్యనారాయణ పిలుపు మేరకు మార్చి 7 వ తేదీ విజయవాడలో నిర్వహించనున్న భారీ సదస్సుకు సంబంధించిన గోడ పత్రికను సోమవారం పట్టణంలోని తెలుగు గంగ డివిజన్ కార్యాలయం నందు సిడిపిఓ శాంతి దుర్గ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలలో మహిళల పాత్ర అత్యంత కీలకమని అన్నారు, మహిళా ఉద్యోగుల సమస్యలు వారి హక్కులు సాధారికతపై చర్చించేందుకు విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి తెలుగంగ కార్యాలయంలోని మహిళ ఉద్యోగస్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా ఏపీ సిపి ఎస్ఇఎ రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ విజయలక్ష్మి ఆహ్వానిస్తూ తెలుగు గంగ ఆఫీసులో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులు సిబ్బందికి అధికారిక ఆహ్వాన పత్రాలను అందజేశారు, మహిళా సాధారికత విధానాలతో నిర్వహించనున్న ఈ సదస్సు ఉద్యోగంలో నూతన ఉత్తేజాన్ని నింపుతుందని అసోసియేషన్ ప్రతినిధులు ఆమెకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తెలుగు గంగలో పనిచేసే ఇంజనీరింగ్ మహిళలు మరియు సిబ్బంది పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఏపీజీఈఏ సెక్రెటరీ భాష, ఉపాధ్యక్షులు గజలక్ష్మి , ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్సీ విక్రాంత్




**శ్రీకాళహస్తి, మార్చ్ 2, పబ్లిక్ టుడే:** జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం ఎమ్మెల్సీ విక్రాంత్ సోమవారం కుటుంబ సమేతంగా విచ్చేశారు, వారిని ఆలయ అధికారులు స్వాగతం పలికి అంతరాలయ దర్శన ఏర్పాట్లు చేశారు, దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద ఆలయ పండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు, కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఏపీఆర్ఓ శేఖర్ బాబు పాల్గొన్నారు.

# టపాకాయల గోడౌన్ల తనిఖీ




**శ్రీకాళహస్తి, మార్చ్ 2, పబ్లిక్ టుడే:** తొట్టంబేడు మండల పరిధిలో ఉన్న టపాకాయల గోడౌన్లను సోమవారం తొట్టంబేడు తాసిల్దార్ భారతి, శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు,అనుమతులు లేకుండా టపాకాయలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు .గోడౌన్లలో ఉన్న సరుకు కంటే అదనంగా టపాకాయలు ఉంటే వాటికి బిల్లులు లేకపోతే గోడం యజమాని లైసెన్సులను కూడా రద్దు చేస్తామన్నారు.కచ్చితంగా సేఫ్టీ ప్రికాషన్స్ పాటించాలన్నారు.నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫార్మసిస్టుల వృత్తిపై అవగాహన పెంపొందించుకోండి




**రామచంద్రాపురం పబ్లిక్ టుడే:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో ఫార్మసిస్టుల వృత్తి నిర్వహణ, విధానాలు,బాధ్యతలపై అవగాహన పెంపొందించుకుంటే మంచిదని విశాఖపట్నం శ్రీనివాసరావు ఫార్మసి కళాశాల లోని ఫార్మసిటిక్స్ విభాగం ప్రొఫెసర్ ఆదినారాయణ గోరజానా వివరించారు. మండలంలోని వెంకట్రామాపురంలో ఉన్న సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు ఏఐ యుగంలో ఫార్మసిస్టుల బాధ్యతలు ఏమిటి అన్న అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక ఫార్మసిస్టులలో వస్తున్న మార్పులు,ప్రభుత్వ పరంగా ఫార్మాసిస్టులకు గల అవకాశాలను తెలిపారు. విదేశాలలో లైసెన్సింగ్ విధానము, వేతన స్థాయిల పోలికలపై అవగాహన కల్పించారు.. భవిష్యత్తులో కలిగే నైపుణ్యాలపై కీలక విశ్లేషణ అందించారు. అనంతరం ముఖ్యఅతిథిని శాలువతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న రాజు, అకాడమిక్ డైరెక్టర్ లక్ష్మయ్య, అధ్యాపకులు,, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తులకు ఫుడ్ ప్యాకెట్లు పంపిణీ



**శ్రీకాళహస్తి, మార్చి 2, పబ్లిక్ టుడే:** లోక్ సత్తా పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షుడు, అడ్వకేట్, దివంగత టి. లోకేష్ బాబు 8వ వర్ధంతి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకు విచ్చేసిన భక్తులకు ఫుడ్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లోకేష్ బాబు సోదరుడు, స్పోర్ట్స్ కార్యాలయ కమిషనర్ టి. రమేష్ బాబు, సభ్యులు అజార్ తదితరులు పాల్గొన్నారు.వర్ధంతి సందర్భంగా భక్తులకు సేవ చేయడం ద్వారా లోకేష్ బాబు సేవాస్ఫూర్తిని స్మరించుకున్నారు.


# జీడీ నెల్లూరులో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకొస్తా

## - రాహుల్ గాంధీకి హామీ ఇచ్చిన డిసిసి ప్రెసిడెంట్ రమేష్ బాబు



**గంగాధర నెల్లూరు పబ్లిక్ టుడే మార్చి 02:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తానని ఆ పార్టీ జాతీయ అధినేత రాహుల్ గాంధీకి డిసిసి అధ్యక్షులు రమేష్ బాబు హామీ ఇచ్చారు. సోమవారం విఖారాబాద్ లో గత పది రోజులుగా నిర్వహించిన డిసిసి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో రాహుల్ గాంధీ హాజరయ్యారు,ఈ సందర్భంగా ముగింపు సమావేశంలో రాహుల్ గాంధీతో కుటుంబ సమేతంగా డిసిసి అధ్యక్షులు రమేష్ బాబు ఆయనతో కొన్ని గంటల పాటు గడపడం చాలా సంతోషదాయకమన్నారు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తాము చేసిన సేవలను గుర్తించి డిసిసి పదవిని అప్పగించినందుకు జాతీయ నాయకులు రాహుల్ గాంధీ,ఏపీ సి సి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి, కృతజ్ఞతలు తెలిపారు,పార్టీలో చురుకుదనం కలిగిన రమేష్ బాబుకు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు ప్రశంసించారన్నారు.

# గ్రంథాలయంలో మెరుగైన సేవలకు కృషి చేస్తాం



**చంద్రగిరి పబ్లిక్ టుడే:** గ్రంథాలయాలలో మెరుగైన సేవలు కల్పించడానికి కృషి చేస్తున్నట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి అన్నారు. చంద్రగిరి లోని శాఖా గ్రంథాలయాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయంలో రికార్డులు పరిశీలించి పుస్తకాలు నిర్వహణ మరియు మౌలిక సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన గ్రంథాలయానికి వచ్చే పాఠకులు నిరుద్యోగ యువత మరియు సీనియర్ సిటిజన్స్ తో ముఖాముఖి చర్చించారు. గ్రంథాలయ పనితీరు ఎలా ఉంది ?సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా? కావలసిన మౌలిక వసతులపైన ఆరా తీసారు.ఈ సందర్భంగా పాఠకులు మాట్లాడుతూ అన్ని వసతులు ఉన్నాయని ,సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు.ప్రస్తుతం గ్రంథాలయం ఉన్న భవనానికి పై కప్పు పాడైందని. దానిని పూర్తిగా తొలగించి నూతనంగా నిర్మించి దానిపై మొదటి అంతస్తు నిర్మిస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని కోరారు.ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో మాట్లాడి వారికి కావలసిన మెటీరియల్ మరియు కాంపిటేటివ్ పుస్తకాల గురించి ఆరా తీశారు.గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని చెప్పారు. గ్రంథాలయంలో మరిన్ని లేటెస్ట్ కాంపిటీటివ్ బుక్స్ మరియు మ్యాగజైన్లను త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.అదేవిధంగా పాఠకుల సంఖ్యను పెంచాలని,గ్రంథాలయ సెస్సు విషయమై స్థానిక అధికారులను కలవాలని గ్రంథాలయాధికారిని ఆదేశించారు.పాఠకులు కోరిన పైకప్పు పునఃనిర్మాణానికి స్థానిక శాసన సభ్యులు పులివర్తి నానిని కలిసి సహకారం తీసుకొని కృషి చేస్తామని తెలిపారు. గ్రంథాలయాల అభివృద్ధికి పాఠకుల సూచించిన పలు అంశాలను ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి .రెడ్డమ్మ,స్థానిక పాఠకులు పి.సుబ్రహ్మణ్యం రెడ్డి,రిటైర్డ్ టీచర్ కేసువుల నాయుడు, కృష్ణారెడ్డి.జైపాల్ నాయుడు నాగరాజన్.హేమచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



**తొట్టంబేడు, మార్చి 2, పబ్లిక్ టుడే:** మండలంలోని సాంబయ్య పాలెం గ్రామంలో రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు 350 మంది లబ్ధిదారులకు తాసిల్దార్ భారతి సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భారతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ రీసర్వే జరిగిన ప్రాంతాలన్నీటి వద్ద రాజముద్రతో క్యూఆర్ కోడ్ తో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలియజేశారు .ఈ పట్టా పాస్ పుస్తకాలను తీసుకొని రైతులు ఆనందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజలకు సేవ చేయడానికి రెవెన్యూశాఖ ఉందని, కాబట్టి ప్రజలు తమ సమస్యలను రెవెన్యూ శాఖ దృష్టికి తీసుకుని వస్తే వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా కార్యాచరణ చేపడుతున్నామని, ప్రతి సోమవారం రెవెన్యూ కార్యాలయాల నందు గ్రీవెన్స్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలలో ఉన్నతాధికారులు ప్రజలతో వారి సమస్యలను నేరుగా తెలుసుకొని సమస్యలను పరిష్కరించే దిశగా కార్యాచరణ చేపడుతున్నామని, కాబట్టి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమం లో ఆర్ఐ నారాయణ.వీఆర్వోలు కన్నయ్య,రవి,దినేష్ రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.